విషయము నంబరు :- 58

రి.క.నం.1373/87 ఎఫ్-3.

విషయము:- ఉడా - పట్టణాశికా భూ ఉపకరణము నివాస యోగ్యమునుండి వ్యాపారము కొరకు టౌను సర్వే నం.119 సి బ్లాకు నం.4 మహారాణిపేట వార్డులో మెసర్సు రవి హొటల్స్ ప్రైవేటు లిమిటెడ్ వారిచే హొటల్ భవనము నిర్మించుట గురించి.

- - - - - - - -

విశాఖపట్నం నగరపాలక సంస్థ కమీషనరువారు వారిలేఖ నం.బీ.ఏ.883/87 జి3 తే 26-5-87 దీ ద్వారా టౌను సర్వే నం.119 భాగములో బ్లాకు నం.4 మహారాణిపేట వార్డులో మెసర్సు రవి హొటల్సు ప్రైవేటు లిమిటెడ్ వారిచే హొటల్ భవనము నిర్మించుటకు వుడా అనుమతి కొరకు పంపించి యున్నారు.

పై విషయముపై విశాఖపట్నం నగరపాలక సంస్థ వారి రిమార్కులు యీ క్రింది విధముగా యున్నవి.

ధరఖాస్తుదారుడు టౌను సర్వే నం.119 భాగము లో బ్లాకు నం.4 మహారాణి పేట వార్డులో హొటల్ నిర్మించుటకు తే 6-7-87 దీన ధరఖాస్తు పెట్టి యున్నారు. సదరు అనుమతి టౌను ప్లానింగు ట్రస్టు వారి లేఖ రి.క.నం.705/72 బి1 తే 24-5-1974 దీన కొన్ని నిబంధనలతో డైరక్టరు టౌను ప్లానింగు హైదరబాదు వారి అనుమతితో యిచ్చి యున్నారు. దాని ప్రకారము ధరఖాస్తుదారుడు తన స్థలములో 60' రోడ్డు వెడల్పు చేయుటకు వలయు స్థలము ఉచితముగా యిచ్చెను. అనగా 9530 స్క్వేరు అడుగులు లేక 836 స్క్వేరు గజముల స్థలము రిజిష్టర్డు గిఫ్టు డీడు ద్వారా మునిసిపల్ కార్పొరేషనుకు అప్పగించెను. సదరు స్థలముతో నగర పాలక సంస్థ రోడ్డు వెడల్పు చేసి ఉపయోగములో పెట్టెను. టౌను ప్లానింగు ట్రస్టు వారి ఉత్తరము ఆధారముగా మరియు టౌను ప్లానింగు డైరక్టరు వారి నిబంధనల మేరకు మునిసిపాలిటీ వారు వారి లేఖ బి.ఏ.నం.230/79 తే 2-5-79 దీ ద్వారా అనుమతి యిచ్చి యున్నారు. కాని ధరఖాస్తుదారు సదరు నిర్మాణము చేయ లేదు. అందువలన రెండవ సారి నగరపాలక సంస్థవారు వారి బి.ఏ.నం.1345/80, హెచ్-2, తే 22-12-1980 ద్వారా అనుమతి యిచ్చి యున్నారు, అదియుకూడా ధరఖాస్తుదారుడు ఉపయోగించుకోలేదు. నగరపాలక సంస్థ వారి అనుమతితో ధరఖాస్తుదారుడు సదరు స్థలములో యున్న కట్టడములను పని పూరింటించుట కొరకు నిర్మూలించెను. అందువలన క్రొత్తగా ధరఖాస్తుదారుడు హొటల్ నిర్మించుటకు ధరఖాస్తుపెట్టుకొని లైసెన్సు ఫీజులు డవలప్‌మెంటు చార్జీలు నగరపాలక సంస్థకు చెల్లించి ప్లానులు పెట్టుకొనెను.

నగరపాలక సంస్థ సిటీ ప్లానరుగారు తే 23-5-87దీన సదరు స్థలము తనిఖీచేసి, యింతకుముందు రెండు సార్లు అనుమతి యిచ్చిన మూలముగా నగరపాలక సంస్థ వారు అనుమతి కొరకు రికమెండు చేసి యున్నారు.

ఒకటి నుంచి మూడు అప్పైన అంతస్థులు గల భవన నిర్మాణములకు ఆమోదము చేయు అధికారము నగరపాలక సంస్థకు లేనందున ఉడా వారి అనుమతి కొరకు నగరపాలక సంస్థ సిటీ ప్లానరువారు రికమెండు చేసి యున్నారు.

... 2వ పేజి.

-16-

- 2 -

సదరు ప్లానులు విపులముగా ఉడాలో పరిశీలించిన మీదట కనుగొనినదేమనగా, ధరఖాస్తుదారుడు ఫైరు సర్వీసు డైరక్టరు, హైదరాబాదు వారి వద్దనుండి క్లియరెన్సు సర్టిఫికేటు పొందవలసి యున్నది. మరియు 6093 స్క్వేరు మీటర్లు పైవున్న మిగతా స్థలమునకు అర్బను లేండు సీలింగు విశాఖపట్నం వారి వద్దనుండి క్లియరెన్సు కూడా సర్టిఫికేటు పొందవలసి యున్నది.

ప్రస్తుతము వున్న భవనమును హోటల్ భవనముగా మార్చుటకు డైరక్టరు టౌను ప్లానింగు హైదరాబాదు వారి అనుమతితో మరియు టౌను ప్లానింగు రూల్సు ప్రకారము లాడ్జింగు మరియు బోర్డింగు నివాస యోగ్య స్థలములో అనుమతించ వచ్చునని టౌను ప్లానింగు ట్రస్టు వారి రి.క.నం.705/72, టి1 తే 24-5-74 దీన ఆమోదము యిచ్చి యున్నారు.

సదరు ఆమోదమును ధరఖాస్తుదారుడు ఉపయోగించుకొనలేదు. దరిమిలా నగరపాలక సంస్థ వారు వారి బి.ఎ.నం.1345/80, జి2, తే 20-12-80 దీన హోటల్ నిర్మాణమునకు అనుమతి యిచ్చి యున్నారు. సదరు అనుమతి కూడా ధరఖాస్తుదారుడు ఉపయోగించు కొనలేదు.

ఇప్పుడు ధరఖాస్తుదారుడు హోటల్ నిర్మాణము కొరకు క్రొత్తగా ధరఖాస్తు పెట్టుకొని యున్నారు.

డెవలప్‌మెంటు రూల్సు ప్రకారము నివాస యోగ్యమగు ఏరియాలో 200 స్క్వేరు మీటర్లు వరకు హోటల్సు నిర్మాణము ఆమోదించ వచ్చును. ధరఖాస్తుదారుని హోటల్ ఏరియా 7253 మీటర్లు యున్నది. ఇది వ్యాపార యోగ్యమగు ఏరియాలో మాత్రమే ఆమోదించ వలెను. సదరు స్థల వినియోగ మార్పునకు అనుమతి యింతకు ముందు పొంది యుండలేదు.

అందువలన సదరు హోటల్ నిర్మాణ ప్రతిపాదనను సాంకేతిక కమిటీముందుంచి ఆమోదము చేయవచ్చునా లేక సదరు స్థల వినియోగమార్పునకు ప్రభుత్వము వారికి పంపవలెనా ఇందులో ఒక నిర్ణయము తీసుకొనుటకు నగరాభివృద్ధి సంస్థ ముందుంచడ మైనది.

58

58. స్థలమార్పిడి విషయమై ఈ సమస్యను ప్రభుత్వము వారికి సిఫారసు చేయుటకు తీర్మానించడమైనది.

అధ్యక్షులు.